17వ వసంతంలోకి
సూర్య
నేటి దినపత్రిక
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 13 జనవరి 2024 | పేజీలు 11





# పుట్టపర్తిని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించాలి.

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతున్న పుట్టపర్తిని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించాలని కడపల శ్రేయస్ రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపతి మురుముకు విన్నవించారు. రాష్ట్రపతి భవనంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును వైకాపా పార్టీ జాతీయ కార్యదర్శి కడపల శ్రీకాంత్ రెడ్డి తనయుడు, శ్రేయస్ రెడ్డి సతీ సమేతంగా వెళ్లి మర్యాదపూర్వకం గా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చిం చారు. సత్య సాయి బాబా నడయాడిన పుట్టపర్తికి నిత్యం వేల సంఖ్యలో విదేశీ భక్తులు విచ్చేస్తూ ఉంటా రని, ఆధ్యాత్మిక కేంద్రం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచు కొని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించాల న్నారు. అదేవిధంగా విదేశీ పర్యటకుల తాకిడి దృష్టిలో ఉంచుకొని ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోనుగుంట్ల

# అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:**

వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకుల స్వలా భాపేక్ష కారణంగా భూకబ్జాలు, దౌర్జన్యా లు దాడులు పెరిగి అరాచక పాలన కొనసాగుతోందని దీనికి చరమగీతం పాడి అభివృద్ధి సాధన కు ప్రతి ఒక్కరూ పాటు పడాలని శుక్రవారం స్థానిక కన్యకా పరమే శ్వరి కళ్యాణ మండ పంలో నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో ధర్మవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గోను గుంట్ల సూర్య నారాయణ పేర్కొ న్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 నుండి 2019 వరకు ధర్మవరం నియో జకవర్గ ఎంతో జరిగిం దన్నారు. ఆ సమ యంలో ముదిగుబ్బ మండల వ్యాప్తంగా గల మారుమూల గ్రామాలకు రహదా రుల ఏర్పాటు చేశా మన్నారు. బత్తలపల్లి, ముదిగుబ్బ నాలుగు వరుసల రహదారి, ముదిగుబ్బ, బుక్క పట్నం రహదారి నిర్మా ణాలను నాటి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశీస్సులతో కేంద్ర మంత్రి గడ్కారీ నుండి అనుమతులు పొంద డం జరిగిందని వాటి నిర్మాణాలు కొనసా గుతున్నాయన్నారు. మిగిలిన గ్రామాల రహదారుల నిర్మా ణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తికాగా వాటిని వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు, వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి రహదారి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రైతాంగ అభివృద్ధి కోసం, త్రాగునీటి సౌక ర్య కల్పన కోసం సుమారు 2500 కోట్ల రూపాయలు వ్యా యంతో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ నుండి చిత్తూరు వరకు నీటిని సరఫరా చేయడానికి ప్రణా ళికలు రూపొందించి అనుమతులు పొంది 1500 కోట్ల రూపా యల పనులకు టెం డర్లు పిలవడం జరిగిం దని వాటిని నేటి ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. చిత్రా వతి నుండి ముది గుబ్బ బత్తలపల్లి తాడి మర్రి ధర్మవరం రూరల్ మండలాలకు నీరు అందించడానికి రూపొందించిన పథకాన్ని అటకెక్కిం చారన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధిని మరచి అరాచకాలకు పాల్ప డు తున్న నాయకుల నుండి ప్రజల నుండి దోచుకున్న సొమ్మును తిరిగి రాబట్టి ప్రజలకు అందిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఐదువేల మెగావాట్ల సోలా ప్రాజెక్టు ఏర్పా టు చేసి భూమి అందిం చిన రైతులకు ఎకరాకు సంవత్సరానికి

మిగతా 03 ››



# యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు నూతన పోర్టల్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

యువతకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలు /మోడల్ కెరీర్ సెంటర్లు ద్వారా అందచేయబడు సేవలన్నిటిని భారత ప్రభుత్వ నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్.సి.ఎస్) పోర్టల్ తో ఆన్లైన్ లో అనుసంధా నించగా, ఆన్లైన్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ వెబ్సైట్ పోర్టల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలుసుకుని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా కొత్త వెబ్సైట్ పోర్టల్ ను అందు తీసుకొచ్చిందన్నారు. ఆన్లైన్లో ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందన్నారు.

మిగతా 3లో

# వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

## రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ



**రాయదుర్గం మేజర్ న్యూస్ :**

వచ్చే ఎన్నికల్లో మా అభ్యర్థిని బలపరిచి.... ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మల గుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాపై నమ్మకంతో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీగా అవకాశం కల్పించారని, గత నాలుగేళ్లలో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పారదర్శకంగా సంవత్సరానికి 50వేల నుంచి లక్ష రూపాయలు వరకు వారి ఖాతాలో జమ చేయడం జరిగిం దని తెలిపారు. ప్రజలలో వైసిపి ప్రభుత్వానికి

మిగతా 02 ››

# జూదం వద్దు.. సాంప్రదాయ ఆటలు ముద్దు..



- సంక్రాంతి పండుగని జూదమాడితే చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,**

సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. "జూద క్రీడలు వద్దు... సాంప్రదాయ ఆటలు ముద్దు" అన్ని ఎస్పీ సూచించారు. జూద వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుందని... అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమ న్నారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తులు తయారీదారులు పేకాట, నిర్వహకులపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు

మిగతా 02 ››



# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతులకు డికెటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం మరియు పామిడి మండలానికి సంబంధించిన రైతులకు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ మరియు డికెటి పట్టాలను దాదాపుగా 550 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి పేద రైతుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వారి సాగు చేసుకున్నటువంటి భూమికి సంపూర్ణ హక్కులు కల్పిస్తూ ఈ యొక్క పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మేము కూడా అందరికీ సంక్రాంతి కానుకగా ఆడపడుచులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని

మిగతా 2లో

## ముగిసిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

**శింగనమల మేజర్ న్యూస్ :** గత నెల డిసెంబర్ 26న ప్రారంభమైన ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. శుక్రవారం మొదట సెమీఫైనల్ (క్రికెట్) నందు తరిమెల జట్టు పై సింగనమల జట్టు విజయం సాధించింది. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్ నందు సింగనమల. రాచేపల్లి జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన సింగనమల జట్టు నిర్ణిత 10 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది.అనంతరం లక్ష్య చేదనకు దిగిన రాచేపల్లి జట్టు 10 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది.నియోజకవర్గ సాయి క్రికెట్ పోటీలకు సింగనమల మండలం నుండి సింగనమల జట్టు అర్హత సాధించినట్లు ఎంపీడీవో నిర్మల కుమారి తెలిపారు.



## జిల్లాలో కర్నాటక లిక్కర్‌పై పోలీసుల ఉక్కుపాదం

**ఒకరి అరెస్టు... రూ. 2.95 లక్షల విలువ చేసే 6,912 కర్నాటక టెట్రా పాకెట్లు, లగేజీ వాహనం స్వాధీనం**

**జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ పర్యవేక్షణలో సెబ్ స్పెషల్ టీం దాడులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో సెబ్ పోలీసులు కర్నాటకమద్యంపై ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో సెబ్ విభాగం స్పెషల్ టీం సి.ఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈరోజు వేకువజామున కుందిర్పి మండలం మహంతిపురం శివార్లలో పక్కా రాబడిన సమాచారంతో దాడులు నిర్వహించారు. కర్నాటక రాష్ట్రం లింగదహాళ్ మద్యం దుకాణం నుండీ కుందిర్పి మండలం మందలపల్లికి టాటా సుప్రో లగేజీ వాహనంలో 72 బాక్సుల కర్నాటక టెట్రా పాకెట్లు తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. మహంతిపురం ఓబుళేసును అరెస్టు చేశారు. ఇందులో కీలక నిందితుడి కోసం గాలిస్తున్నారు. లింగదహాళ్ నుండీ మందలపల్లికి తరలించి ఇక్కడి నుండీ పరిసర గ్రామాలకు అక్రమంగా విక్రయిస్తున్నటాలు విచారణలో వెల్లడైంది.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం తుమకుంటలో శుక్రవారం ఉదయం జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం విలువల బడులలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం మండలంలో తూముకుంట గ్రామంలోని విలువలబడిలో భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహోన్నతమూర్తి స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గొప్పతనం, జీవితవిశేషాలు, స్పూర్తిదాయకమైన ఆలోచనలను, ఆదర్శాన్ని విద్యార్థులకు వివరించారు. యువతకు ప్రభోదించిన ఆదర్శాలు, ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన 1893 సర్వమత సమ్మేళన ప్రసంగం గురించి, సమాజాన్ని ఉద్ధరించడానికి అనుసరించవలసిన వివిధ మార్గాలను ఆయనజీవితం ఆధారంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలువలబడి కోఆర్డినేటర్ బికె లక్ష్మణమూర్తి, విలువల బడి ఉపాధ్యాయుడు బాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతులకు డికెటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వైవిఆర్

మొదటి పేజీ తరువాయి



తెలియజేశారు. వీటి పైన మీకు పూర్తిస్థాయి హక్కు ఉంటుందని అదేవిధంగా క్రయవిక్రయాలు చేసుకొనేందుకు కూడా మన ప్రభుత్వం మీకు ఈ హక్కు కల్పించిందని తెలియజేస్తూ రాష్ట్రంలో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని అదేవిధంగా మీ అందరిలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న నన్ను మరోసారి శాసనసభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. మీరు మాపై చూపిస్తున్నటువంటి ప్రేమ అభిమానాలను మేము ఎన్నటికీ మరువబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, గుంతకల్లు తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, పామిడి తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ రాము, గుంతకల్లు మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు బావన్న, సచివాలయం మండల కన్వీనర్ ఎన్. గోవింద నాయక్, పోలింగ్ బూత్ మండల కన్వీనర్ రాముగారు, జి. కొట్టా మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు, గుంతకల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ జయరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సిపాయి భాషా, గ్రామాల సర్పంచు నారాయణస్వామి, భోజ్జన్న, యోగానంద రెడ్డి, ఓబులేసు, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థలదాతలకు సన్మానం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** హరిహర సుతుడు అయ్యప్ప అంటే కొలిచిన వారికి కొంగు బంగారం పిలవబడుతున్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయానికి గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన మస్తాన్ రావు నర్సోజి రావు ఇద్దరు అన్నదమ్ములు కలిసి 2004లోనే అయ్యప్ప స్వామి దేవాలయానికి 12 సెంట్లు స్థలం దేవాలయం కట్టుకోవాలని గుడికి ఇచ్చారు. స్థల దాతలకు అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు వీరితోపాటు ఏ మాత్రం గతంలో అనుభవం లేకుండా వంట చేయడానికి మొదలు పెట్టి రోజుల నుండి ఇప్పటివరకు వంట చేస్తున్నటువంటి ఆచార స్వామి కూడా సన్మానించడం జరిగింది. అనంతరం దాతలు మాట్లాడుతూ 2001వ సంవత్సరంలో నా కుమారుడు మహేష్ మాల ధరించారు మేము అప్పుడు మాకు అయ్యప్ప పై ఉన్న భక్తితో 2004లో స్థలం కేటాయించడమే గాక ఇప్పుడున్న గర్భగుడి కూడా కట్టించాము మాతోపాటు పామిడి పట్టణంలో చాలామంది దాతలు సాయ సహాయ అందించడంతో ఈరోజు అయ్యప్ప స్వామి దేవాలయం బాగా అభివృద్ధి చెందినందున మేము చాలా సంతోషంగా ఉన్నాము అంతేగాక మమ్మల్ని గుర్తించి అన్నదాన కమిటీ వారు సన్మానించడం మాకు చాలా చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, ప్రసాద్ స్వామి, సుబ్బు, రవి, ఆచారి, ఎదురు కృష్ణ, సుధాకర్ మరియు మాల ధరించిన అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వైసిపి నేత మృతి

**కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ తలారి రంగయ్య**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కురుబఓంకేశ్ (43) గురువారం సాయంకాలం కర్ణాటకలోని రాణి బిదునూర్ సమీపంలో జరిగినరోడ్డు ప్రమాదంలో మరణించాడు. శుక్రవారం ఉదయం ఓంకేశ్ భౌతికాయం ఎర్రగుంటకు చేరుకోవటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక సర్పంచ్, వైసీపీ నాయకుల ద్వారావిషయం తెలుసుకున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారిరంగయ్య ఎర్రగుంట గ్రామానికి చేరుకుని మృతిడి భౌతికయంపై పుష్పాంజలి ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. మృతుడికి ఇద్దరు భార్యలు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

## జూదంవద్దు..సాంప్రదాయ ఆటలు ముద్దు..

మొదటి పేజీ తరువాయి

సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి వారి యొక్క ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. కనుక ఎక్కడ కోడి పందేలు,జూదం నిర్వహించకుండా వుండేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు,భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై... కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకో వాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100,112 లేదా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 14500 లకి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తాం

మొదటి పేజీ తరువాయి

విశేష ఆదరణ ఉందని, వచ్చే ఎన్నికలను రాష్ట్రంలో వైసీపీ జెండా ఎగరవేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం, అనంతపురం ఎంపీ అభ్యర్థిగా బాధ్యతలు అప్పగించిన మన ప్రియతమ నాయకుడు, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి , పెద్దారెడ్డి రామచంద్రా రెడ్డి కి, అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.రాయదుర్గం నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో వుంటూ నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమము కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.రాబోవు ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు , రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు నన్ను దీవించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## తెదేపా నాయకుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలో నిజాన్ని నిర్భయంగా రాస్తూ ఏ పార్టీకి కొమ్ముకాకుండా ఉన్నది ఉన్నట్టుగా రాసే సూర్యా దినపత్రిక క్యాలెండర్ను గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి రైతు రాష్ట్ర కార్యదర్శి బల్లు శ్రీనివాసులురెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. మాట్లాడుతూ అందరికీ అనుకూలంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రికి యాజమాన్యం ఎవరికి భయపడకుండా తప్పు చేసిన వారిపై వరుస కథనాలు రాస్తూ జిల్లాలో పేరుగాంచిన నాయకుల తప్పు చేస్తే ఎంతటి వారినైనా వెనకడుగు వేయకుండా రాస్తున్నటువంటి సూర్య దినపత్రిక రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి జరగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, రమణ, సుంకప్ప. రూరల్ కన్వీనర్ ముసలి రెడ్డి, బి మోహన్ కృష్ణ, శ్రీరాములు, కలాపురం మురళి, పాల్గొన్నారు.

## నూతన సిఐకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోనూ నూతన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగార్జున రెడ్డిని గురువారం వైసిపి నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఖాసా చంద్ర మోహన్, జెసి నారాయణరెడ్డి తదితరులు శాలబాలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ యాడికి పోలీస్ స్టేషన్ అప్గ్రేడ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఎందుకు సిఐగా నాగార్జున రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజు రామ్మోహనం, దూద్ బాషా, కోట చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 వసంతాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల సందర్భంగా కుందుర్పి మండల ఎస్టీయు శాఖ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో శుక్రవారం విశ్రాంతితో ఉపాధ్యాయులు సీనియర్ నేత లక్ష్మన్న శేషాచలం, రాధాకృష్ణ కృష్ణమూర్తి, దాసన్న లను దుశ్యాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్టీయూ రాష్ట్రశాఖ కోశాధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎస్టియు ప్రారంభం నుండి ఉపాధ్యాయ సమస్యల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాధాకృష్ణంరాజు, చెన్నరాయప్ప, ఉపాధ్యాయవాణి కన్వీనర్ హనుమంతప్ప, వాణిశ్రీ, సుబ్బరామప్ప, శివలింగప్ప, జె క్రిష్ణమూర్తి, గురుస్వామి, మల్లికార్జున, వీరేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాలని గ్రామానికి చెందిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లలో కీలకపాత్ర పోషించినటువంటి నాయకులు ఆహ్వానం మేరకు శాసనసభ్యులు వై వెంకట్రారామి రెడ్డి హాజరై విగ్రహావిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు ఈ యొక్క కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా భారతదేశానికి దశ దిశ నిర్దేశించి రాజ్యాంగంలో అనేక విధాలుగా ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా మనకు ఎన్నో విషయాలు తెలియజేశారని అలాంటి మహానుభావుడిని మనము ఎన్నటికీ మరువ రాదని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ దళిత సంఘం అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, మరియు కసాపురం గ్రామానికి చెందిన దళిత నాయకులు, కసాపురం గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లో భాగంగా... డోనిముక్కల, నెలగొండలో గ్రామ సభ ఏర్పాటు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంతకల్లు మండల పరిధిలోని డోనిముక్కల, నెలగొండ గ్రామం నందు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే స్వాతి డోనిముక్కల 505మంది రైతులకు గాను రూ.30.30లక్షలు, నెలగొండ 455మంది రైతులకు గాను రూ.27.30లక్షలు ప్రధాన మంత్రి కిషన్ సమ్మాన్ పథకం ద్వారా లబ్ది పొందారని, అలాగే ప్రభుత్వం వారు రైతులకు సబ్సిడీ ద్వారా ఇస్తున్న డ్రోన్ పని చేయు విధానము మరియు డ్రోన్ యొక్క ఉపయోగాలు గురించి అలాగె నానో యూరియా, డిఎపి ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని తెలియచేశారు.

## మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి పర్యటన విజయవంతం

రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి పర్యటన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ విజయవంతంగా సాగింది. ముందుగా బళ్లారి నుంచి బొమ్మనహల్ మండలం నేమకల్లు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తన అనుచరులు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున కార్లలో పెద్ద కాన్వాయ్ తో రాయదుర్గం పయనమయ్యారు. దీపక్ రెడ్డి ని చూడడానికి ప్రతి గ్రామంలో రోడ్డు పక్కన బారులు తీరారు. ఈ సందర్భంగా తెదేపా నేత, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు తన వ్యవసాయ ఫార్మ్ హౌస్ లో ఉన్న శ్రీ మారెమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు దీపక్ రెడ్డిని ఆహ్వానించారు. పూల నాగరాజు ఆహ్వానం మేరకు రాయదుర్గంలో పర్యటించినట్లు తెలిపా రు. ఇంట్లో ఎలాంటి రాజకీయం లేదని దీపక్ రెడ్డి పూల నాగరాజు పేర్కొనడం విశేషం. త్వరలో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల నాగరాజు విందు ఏర్పాటు చేయడంతో వేలాదిమంది తెదేపా నాయకులు, కార్యకర్తలు గుమ్మగట్ట మండలంలోని ఆయన ఫామ్ హౌస్ కు చేరుకొని విందును స్వీకరించారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కొన్ని కారణాలవల్ల నాలుగున్నర ఏళ్లుగా రాయదుర్గానికి రాలేదని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయి ..రాజకీయ ఉద్దేశాలు ఏమీ లేవన్నారు. మా అభిమానులు ఆహ్వానం మేరకు వచ్చానన్నారు. టిడిపి అంటే ఒక క్రమశిక్షణ కలిగిన రాజకీయ పార్టీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధిష్టానం ఎలా ఆదేశిస్తే దానిని శిరసావహి స్తానన్నారు. రాజకీయాల్లో మార్పులు, చేర్పులు సహజం. రాయదు ర్గంలో కాలవ శ్రీనివాసులు అభ్యర్థి అయి ఆహ్వానిస్తే వచ్చి తెదేపాను బలపరుస్తానన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ పూల నాగరాజు ఏర్పాటు చేసిన విందుకు తెదేపా నేత, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు హాజరు కాకపోవడం కోసమేరుపు.



## యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు నూతన పోర్టల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలుసుకుని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ నమోదులో సీనియార్టీని బట్టి ఉద్యోగాల భర్తీ జరిగేదని గుర్తు చేసేవారని, ఇప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వెబ్ పోర్టల్ లు అభివృద్ధి చేయడం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. టెన్త్ దగ్గర నుంచి డిగ్రీ, వరకు డిప్లమో ఏది చేసినా సరే ఈ పోర్టల్ లో నమోదు చేసుకోవడం ద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు వెంటనే తెలుసుకోవచ్చున్నారు. ఎంప్లాయ్మెంట్ కార్డు లాగిన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సరుపాయం కల్పించి నట్లు తెలిపారు. ఈ ఆన్లైన్ సేవలు (ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ మరియు అదనపు అర్హతల నమోదు) అన్నీ సులభరీతిన employment.ap.gov.in ద్వారా అందచేయబడు చున్నవన్నారు. ఈ సేవలు, అన్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలు / మోడల్ కెరీర్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు మొబైల్ ద్వారా కూడా పొందవచ్చునన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన ఎడల వారికి లాగిన్ వివరాలు మరిము తాత్కాలిక రిజిస్ట్రేషన్ నెంబర్ వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. సంబంధిత జిల్లా అధికారి వారి అభ్యర్ధనను ఆమోదించిన వెంటనే వారికి ఎస్ఎంఎస్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబరు తెలియచేయబడునన్నారు. అభ్యర్థి తన ఎంప్లాయిమెంట్ కార్డు లాగిన్ ద్వారా డౌన్లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. కల్యాణి మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఎంబీఏ, డిగ్రీ కోర్సులు సహా ఐటీ, టెక్నికల్ రంగాలకు యువత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వారి అవసరాలకు పెద్దపీట వేస్తూ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వెబ్ పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగమేదైనా దానికి సంబంధించిన సమాచారం అధికారికంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకునేందుకు అనువుగా ఈ పోర్టల్ ను తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఆధార్ ఫోన్ నంబర్ ద్వారా లాగిన్ అయి విద్యార్హతల వివరాలను పోర్టల్లో నమోదు చేయగానే మొబైల్ సందేశం వస్తుందన్నారు. అభ్యర్థుల వివరాలు జిల్లాస్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయ్మెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ తెలియజేస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

మొదటి పేజీ తరువాయి

30 వేల రూపాయలు చొప్పున అందిస్తామని, ఐదు ఎకరాల అందించిన రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ కల్పన, చిత్రావతి ద్వారా ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం రూరల్ మండలాలకు నీరు అందిస్తామన్నారు. ధర్మవరంలో చేనేత కార్మికుల ఉపాధి కోసం మెగా క్లస్టర్ ఏర్పాటు చేసి పదివేల కుటుం బాలకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు వంటి నాలు గు హామీలు ప్రకటిం చామని వాటి అమలు కోసం కృషి చేస్తాన న్నారు. రాజకీ యాలలో నన్ను ఎవరు కొనలేరు అన్నారు. రానున్న ఎన్నికలలో లక్ష మెజారిటీ సాధిస్తాం అన్నారు, అంతకు మునుపు పట్టణంలోని సుమారు 18 బాధితు కుటుం బాలను పరామర్శించి, ఆర్థిక సాయం అంద జేశారు. శుక్రవారం కార్యకర్తల సమా వేశానికి హాజరు కోవడానికి వచ్చిన గోనుగుంట్ల సూర్య నారాయణకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయ కులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం అందించి, గజమాలతో సత్కరించారు. వంద లాది మంది యువకులు ద్విచక్ర వాహనాలలో పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి గోనుగుంట్ల సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్ర మంలో నారాయ ణస్వామి, దేవేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, నారాయణ స్వామి, పలురు నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎగువ తాండ గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీడీపీ అనంతపూర్ పార్లమెం ట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని ఎగువ తండా గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, గోవింద నాయక్, పార్థసారథి, దేవరపల్లి సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, రామంజి, శీన, నల్లప్ప, మునీంద్ర, ప్రతాప్, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, తెలుగుదేశం కార్యకర్తలు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అవార్డుకు ఎంపీఈవో రామ్మూర్తి ఎంపిక

### ఉత్తమ వ్యవసాయ సేవలకు ప్రత్యేక గుర్తింపు

### రాకెట్ల సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీఈఓ రామ్మూర్తికి ఘన సత్కారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ వ్యవసాయ సేవలు అందించిన ఎంపీ ఈవో రామ్మూర్తి జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. రాకెట్ల రైతు భరోసా కేంద్రం నుంచి అద్భుత పనితీరు కనబరిచినట్లు గుర్తించిన ప్రభుత్వం జిల్లా ప్రథమ స్థానం లో నిలిచినట్లు ప్రకటించడంతో జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ, ఉరవకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజ, మండల వ్యవసాయ అధికారి శు భకర్ నుంచి ఎంపీఈఓ రామ్మూర్తి ప్రశంసలందుకున్నారు. శుక్రవారం రాకెట్ల సర్పంచు శివమ్మ, ఆమిద్యాల సర్పంచు శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ రైతులు అవార్డు గ్రహీత ఎం పి ఈ ఓ ను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. వ్యవసాయ సేవలు అందించడంలో రాకెట్ల రైతు భరోసా కేంద్రం ప్రథమ స్థానానికి ఎంపిక కావడం ప్రశంసనీయమని రైతులు కొనియాడారు. ఆర్బికేల్లో కియోస్క్ ల పనితీరు, పొలంబడి కార్యక్రమాలు, ఎరువుల సరఫరా, సిహెచ్సి పథకం అమలు, ఈ పంట నమోదు, ఈ కేవైసీ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని జిల్లా నుంచి ఒక్కరిని చొప్పున ప్రభుత్వం ఉత్తమ సేవలకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ఉరవకొండ మండలం రాకెట్ల రైతు భరోసా కేంద్రం నుంచి ఎంపిఈఓ రామ్మూర్తి జిల్లా స్థాయి నుంచి ఉత్తమ ప్రతిభ చాటుకున్నట్లు వ్యవసాయ శాఖ గుర్తించి, జిల్లాస్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. ఉరవకొండ వ్యవసాయ డివిజన్ ఆర్బికే సిబ్బంది సైతం ఎంపీ ఈవో రామ్మూర్తిని అభినందించారు.



## గ్రామస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెంకటాం పల్లి సర్పంచ్ కమలమ్మ అన్నారు. శుక్రవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, సైకాలజిస్ట్ ఉమా బాయ్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్య ఆరోగ్య సిబ్బంది అవసరమైన మందులను పంపిణీ చేశారు. డాక్టర్ సర్దార్ వలీ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరాలు గ్రామస్థాయిలో నిరుపేదలు ఉన్నత స్థాయి చికిత్సలు పొందడానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంజీవిని లాంటిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు పేదరికం అడ్డుకాకూడదు

**నిరుపేద విద్యా కుసుమానికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశిష్ఠ సేవా అవార్డు గ్రహీత బద్దే నాయక్ చేయూత**



శెట్టూరు, మేజర్ న్యూస్ : చదవాలన్న లక్ష్యం ఉన్న విద్యార్థులకు పేదరికం అడ్డుకాకూడదని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశిష్ఠ సేవా అవార్డు గ్రహిత బద్దే నాయక్ అన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని దేవీరమ్మ కాలనిలో నివసిస్తున్న జ్ఞాన సుందర్ కూతురు మేఘన కు బిఎస్సీ ఎంఎల్‌టి (ల్యాబ్ టెక్నిషియన్) కోర్స్ చేయుటకు అనంతపురంలోని ఆర్ఆర్ కళాశాలలో సీట్ వచ్చింది. అయితే పేదరికం వలన కౌన్సిలింగ్ కూడా వెళ్లకుండా ఇంట్లోనే ఉండగా ఈ విషయం ఉపాధ్యాయులు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ బద్దేనాయక్ ను సంప్రదించగా కళాశాలలో అడ్మిషన్ కోసం అవసరమైనా రూ.23,000లు అందజేసి నేడు కళాశాలకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పేదరికంలో నుండి వచ్చానని, అందుకోసమే పేదరికం తో విద్య దూరం కాకూడదు అని తన వంతుగా విద్యకు సహకారం అందిస్తున్నానన్నారు. ఇప్పటి నుంచి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సేవా కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

## మెరుగైన వైద్య కోసం రూ.50వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం మల్లేనిపల్లి గ్రామం నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బండారు రాజేష్ మల్లేనిపల్లి గ్రామ ( ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ) ఫీల్డ్ అసిస్టెంట్ బ్రెయిన్ ఫీవర్ తో బాధపడుతూ కర్నూల్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి అక్కడున్న డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి పంపించడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు రాజేష్ కుటుంబ సభ్యులకు రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జింకల రామాంజనేయులు, మల్లేనిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ లాల్లేప్ప, గ్రామ వాలంటరీ ఎర్ర స్వామి, సచివాలయం మండల కన్వీనర్ గోవింద నాయక్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పశువులు, మేకలు, గొర్రెల పౌల్ట్రీ ఫార్మ మంజూరును...

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం పశువులు, మేకలు, గొర్రెల పోషణకు అవసరమయ్యే పౌల్ట్రీ ఫారం మంజూరుకు అవకాశం కల్పిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక డాక్టర్ విద్య తెలిపారు. శుక్రవారం ఉరవకొండ రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన రైతులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం మద్దతు ధరతో కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లో దిగుబడులు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ప్రకటించాలని వ్యవసాయ అధికారిని కోరారు. ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కు చర్యలు చేపడుతున్నట్లు, మార్కెట్ ప్రస్తుత ధరలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా మద్దతు ధర ప్రకటించి కందులను కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పంట నష్టపరిహార వివరాలను ప్రభుత్వానికి నివేదించినట్లు, సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే అవకాశమున్నట్లు చెప్పారు. పశుసంవర్ధక డాక్టర్ విద్య మాట్లాడుతూ ప్రభుత్వం పశుపోషకులకు పశువులు, మేకలు, గొర్రెలు పోషణకు అవసరమయ్యే పౌల్ట్రీ ఫార్మ్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న కారు రైతులను ప్రోత్సహించేందుకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. పశుసంవర్ధక ఆసుపత్రిలో సంబంధిత వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు, రైతులు, ఆర్.బి.కె సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుతనం ఉట్టిపడేలా జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**విజేతలకు నగదు బహుమతులు అందజేసిన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

సనాతన సంప్రదాయాల సంరక్షణ అందరి బాధ్యత అని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీ.సీ.వరుణ్ అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు శుక్రవారం నారాయణపురం పంచాయతీ ఏ ఎస్ ఆర్ మెయిన్ సర్కిల్ లో జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ ఆధ్వర్యంలో మన ఊరు మన ఆట.. వీరమహిళల సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఏ ఎస్ ఆర్ మెయిన్ సర్కిల్ ప్రాంగణమంతా రంగవల్లులతో నిండిపోయింది. మహిళలు యువతలు పోటీపడి మరి వివిధ రూపాలలో ముగ్గులను వేశారు. ముస్లిం యువతులు సైతం ముగ్గులు వేస్తూ రంగులు నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జనసేన రాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, వీరమహిళలు జక్కిరెడ్డి పద్మావతి, సువర్ణ, సావిత్రమ్మ, దాసరి సరిత, శ్రీ వాణిలు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో మొదటి బహుమతిగా రూ 10,000, రెండవ బహుమతిగా రూ. 8,000, మూడవ బహుమతిగా రూ 5000 తో పాటు అశ్విని సాయి అంజలి చందన పావని లకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదుతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు వరుణ్ జనసేన తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ చీరలు అందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ముగ్గుల పోటీలకు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చేసిన నగర కార్యదర్శి లాల్ స్వామి, వల్లంశెట్టి వెంకటరమణ, చిరు లను వరుణ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా లీగల్ సేల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్దు, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, హుస్సేన్, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, సంపత్, వడ్డే వెంకటేష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, వీరమహిళలు సావిత్రి, అనసూయ, అనిత, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల నిధులను చోరీ చేసిన వైకాపా సర్కార్

- అన్నీ తిన్న జగన్‌కు త్వరలోనే గుణపాఠం చెప్తాం
- సర్పంచుల నిధులను మళ్ళించడంపై మండిపడిన

**ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:**

రూ.899 కోట్లు కేంద్ర నిధులు మంజూరు చేస్తే వాటిని తాజాగా దొంగిలించిన 600 కోట్ల రూపాయలు 4రోజులలో మాగ్రామ పంచాయతీల మండల పరిషత్తుల,జిల్లా పరిషత్ లఖాతాల్లో జమ చేయాలనీలేనిపక్షంలో రాజకీ యాలకతీతంగా సర్పంచులు,ఎంపీటీసీలు జడ్పిటిసిలతో కలిసి తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి మా తడాఖాను రాష్ట్ర ప్రభుత్వానికి రుచి చూపిస్తామని గోనుగుంట్ల భూషణ్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12, 918 గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022ా23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ విడత నిధులు 988 కోట్ల రూపాయలను తాజాగా 4 రోజుల క్రితం సర్పంచులకు, ఎంపిటిసి లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీ లకు ,జిల్లా పరిషత్ చైర్మన్‌లకు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు మాకు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం తెలిసినది. కానీ కేంద్రం పంపిన 988 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 393 కోట్ల రూపాయలు మాత్రమే ఈ రోజు ప్రొసీడింగ్స్...2095678/సిఆర్పి ఆర్డి/ 1 20023 ద్వారా మా గ్రామ పంచాయతీ సి ఎఫ్ ఎం ఎస్ ఖాతాలో జమ చేసినది.కానీ మిగిలిన 600 కోట్ల రూపాయలను పంచాయతీలకు ఇవ్వకుండా దొంగిలించి దారి మళ్లించింది .రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దారుణాన్ని మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తోంది.

గతంలో కూడా ఇదే విధంగా 8629 కోట్ల రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన విషయం అందరికీ తెలిసిందే. ఆ 8629కోట్ల రూపాయాలు తిరిగి మా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని మేము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఆ నిధులు ఇవ్వక పోగా తాజాగా 600కోట్లు దొంగిలించడం దారుణం. తాజాగా మరియు పాత దొంగిలించిన నిధులు జమ చేసేంతవరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని గోనుగుంట్ల భూషణ్ హెచ్చరించారు.

## శ్రీ నెట్టికంటున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్ మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం శ్రీ నెట్టికంటి అంజనేయ స్వామి శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డిని ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జిల్లా గ్రంధాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంధాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి పి. రమ వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అధ్యక్షులు ఉమా మాట్లాడు తూ విద్యార్థులు అందరికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివేకానంద రామకృష్ణ పరమ హంస శిష్యుడుగా యువజన నాయకుడు గా శాంతి, ధర్మాన్ని పరిరక్షిస్తూ ధర్మ బోధన చేస్తూ యువత ఎలా ముందుకు నడవాలి అని ధర్మన్ని ఎలా రక్షించు కోవాలి అని ఎన్నో ఉద్యమాలు చేశాడన్నారు. యువత ను ఉతేజ పరచి ధర్మా పరిహార్ధం ఎలా ఉండాలి అని ఎన్నో బోధనలు చేసాడనీ కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఇంతియాజ్ అహమ్మద్,రవికుమార్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, వీరన్నారాయణ రెడ్డి మల్లికార్జున, కావేరి, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి , మండల వ్యసాయాధికారి సోమశేఖర్ వెటర్నరీ అధికారి రమేశ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరి మాట్లాడుతూ.. పెన్నా నది నీరు లేకపోవడం వలన వరి పంట బాగ గార్లదిన్నె మండలం లో తగ్గిందని అలాగే తక్కువ నీళ్ళ తో పండే పంటలను వేసుకోవాలి అని రైతుల కు సూచించారు. రబీ ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. మండల వ్యసాయాధికారి సోమశేఖర్ మాట్లాడుతు...ఖరీఫ్ లో వేసిన రైతులు కంది విత్తనాల సేకరణ కోసం రైతు భరోసా కేంద్రం లో రైతులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే మార్కెట్ ధరలను బట్టి మన ధర వుంటుందని తెలియజేశారు. పీఎంకిసాన్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అలాగే బ్యాంక్ లో నపసిఐ లింక్ చేయించుకోవాలని మండల వ్యసాయాధికారి సోమశేఖర్ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి సోమశేఖర్, ఏఈఓ స్రవంతి, వీఏఎలు, విహెచ్ఈ లు , రైతులు పాల్గొన్నారు.

## నగదు ప్రోత్సాహం అందజేసిన డిపో మేనేజరు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో నందు అత్యంత ప్రతిభ చూపిన కండక్టర్లు వై.చంద్ర హాసకు రూ.500, రామాంజులుకి రూ.400, జి.రామక్రిష్ణ కు రూ.300, ప్రొడక్ట్ వారిగా సూపర్ లగ్జరీ సర్వీసుకు భాస్కర్ నాయక్, ఎక్స్-ప్రెస్ లో రామక్రిష్ణ , పల్లె వెలుగు లో కండక్టరు ఆర్.ఆర్. రెడ్డిలకు రూ.100 ల చొప్పున నగదు ప్రోత్సాహం ను శుక్రవారం డిపో మేనేజరు బి.మైనోద్దీన్ గేట్ మీటింగ్ లో అందజేశారు. అలాగే ఇంధన పొదుపులో అత్యంత ప్రతిభ కనబ రచిన వి.రామక్రిష్ణ కు రూ.500, శ్రీరామ నాయక్ రూ.300 అందించారు. ఈ కార్యక్రమములో కదిరి డిపో అసిస్టెంట్ మేనేజరు హరిత, నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టి, శంకరప్ప, శేఖర్, ఈశ్వర రెడ్డి తదితరులు అభినంద నలు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, మాజీజడ్పీటీసీ కాటప్పగారి రామలింగారెడ్డి శింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతు పావని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త బండారు వెంకటకొండయ్య కు 10000 రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- మద్దతు తెలిపిన ప్రజలందరి పార్టీ అధ్యక్షుడు వై వెంకట సుబ్బన్న**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంగన్వాడి కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రజలందరి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యాట వెంకట సుబ్బన్న డిమాండ్ చేశారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 32వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కార్మికుల పై సానుకూల దృక్పథంతో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కోశాధికారి వడ్డే శివయ్య పాల్గొన్నారు.



## అంబేద్కర్ నిర్దేశించిన న్యాయమార్గంలో నడవాలి : డిఆర్ఓ



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛాయా చిత్ర ప్రదర్శనను డిఆర్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిఆర్ఓ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దార్శనికుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసరణీయమన్నారు. మహానేత జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శం కావాలని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు దళితులనే కాకుండా అందరికీ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు విద్య వైద్యం ఉద్యోగం సంక్షేమ పథకాలు మనం పొందుతున్నామంటే అప్పట్లోనే దూర దృష్టితో భవిష్యత్తు ఎలా ఉండబోతుంది, ఆ భవిష్యత్తును ప్రజలకు ఏ విధంగా సానుకూలంగా ఏర్పాటు చేయాలి, అప్పటికే అంటరానితనం కుల వివక్షత వివిధ రకాలైనటువంటి సామాజిక రుగ్మతలతో బాధపడుతున్నటువంటి ప్రజలకు భవిష్యత్తులో ఏ విధంగా ఉండకూడదని మంచి రాజ్యాం గాన్ని మనకు అందజేసిన గొప్ప మహనీయుడని తెలిపారు.ప్రభుత్వం 19 న తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలఎత్తు విగ్రహా ఆవిష్కరానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. స్మశాన వాటికలకు సంబంధించిన స్థల సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే ఆర్డీవోలకు, తాసిల్దారులకు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, చైర్పర్సన్ ఓబుళపతి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంగాధర్, శ్రీనివాసులు, రామమూర్తి, రావు, కుల సంఘాల నాయకులు ఆనందమూర్తి ,వీరనారాయణ, మల్లికార్జున, శంకర్ లు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వారికి అండగా నిలుస్తాం

- ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు
- వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి ప్రజలకు కందికుంట పిలుపు
- జాబ్ క్యాలెండర్ ఏమైందంటూ ప్రభుత్వంపై విమర్శలు
- మీడియా సమావేశంలో టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలు పొంది అధికారం చేపడుతుందని, అలాగే కదిరి నియోజకవర్గంలో సైతం మంచి మెజారి టీతో గెలుస్తామని కదిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి నమ్మి రండి అని గెలిచేది టిడిపి నేని పేర్కొన్నారు. నమ్మి వచ్చిన వారికి పార్టీ అండగా నిలుస్తుందని మీకు జరిగిన అన్యాయంపై అన్ని రకా లుగా ఉంటామని, మిమ్మల్ని నిలబెట్టు కుంటామని మీకు జరిగిన అన్యా యాన్ని మేము పరిర క్షించుకుంటామని నీకు ఏ రకంగా ఇబ్బంది లేకుండా చూసుకుంటామని రావాల్సిన నాయకులు కూడా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన వారికి టిడిపి అండగా ఉంటుందని, ఎవరికి భయపడ వద్దని నాయకులకు సూచించారు. ఇది సామాజిక విప్లవానికి నాంది అని పేర్కొన్నారు. బెదిరించి పరి పాలన కొనసాగించాల నుకుంటే ఆంగ్లే యులే పలాయనం చిత్తగిం చారని, సీఎం జగన్మో హన్ రెడ్డి రాక్షస క్రూర త్వానికి, మంత్రి పెద్ది రెడ్డి చర్యలకు భయ పడాల్సిన అవస రం లేదని ఇది మంచి సమయమని తెలియ జేశారు. ఇటువంటి సమయంలోనే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని బలంగా స్థిరం గా ఆలోచన చేయాలని మానసికంగా తయారు కావాలని సూచిం చారు. ఈ ప్రభుత్వంపై పోరాటం చేద్దామని, అధికారులు అడ్డు పెట్టుకొని ఇబ్బందులు గురిచేస్తే న్యాయ పోరాటం చేద్దామని తెలిపారు. ఎన్నికలు వచ్చేసరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అస లు స్వరూపం బయట పడిందని ఆరోపించారు. నాయకులను నమ్మించి గొంతు కోస్తున్న వారు ఉన్నా రంటే అది ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఆరోపిం చారు. రాష్ట్రంలో పద్మశాలి కులానికి చెందిన ఎంపీ సంజీవ్ కుమార్ పార్టీకి రాజీ నామా చేశారని , అలాగే ఎమ్మెల్యే పార్ధసారథి ఎందుకు రాజీనామా చేశారో వైసీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డబ్బుకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వైసీపీ అని ఆరోపించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చా రని ఆ హామీ ఏమైంది అంటూ నిలదీశారు. నేడు రాష్ట్రంలో గంజా యి వ్యాపారానికి మూ లాలు ఉన్నాయని ఇత ర రాష్ట్రాలు ఆరోపిస్తు న్నాయని, కదిరి నియోజక వర్గంలో సైతం పెద్ద ఎత్తున గంజాయి వ్యాపారం కొనసాగుతోంది ఆరోపి స్తూ యువత ఆ మత్తులో తమ జీవితా లను నాశనం చేసుకుం టున్నారని తెలిపారు. జిల్లాకు ఒక్క పరిశ్రమ తెచ్చిన దాఖలాలు లేవని, పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తే ఓ ఎమ్మెల్యే పరిశ్రమ రాకుండా అడ్డుకోవడం జరిగిం దన్నారు. టీడీపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జిల్లా లో కియా పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా 15000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని తెలిపారు. ప్రజల కూడా ఆలో చించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 15, 16 తేదీలలో అనంతలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

**- జయప్రదం చేయాలని నిర్వాహకుల పిలుపు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని పురస్కరించుకొని ఈనెల 15,16 తేదీలలో అనంతలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగు బలప్రదర్శన పోటీలు నిర్వహించటం జరుగుతుందని వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అయన అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయతీలో జరుగుతున్న ఎడ్లబండ్ల పోటీల ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాన ప్రజలంతా ఆనందంగా గడపడంతో పాటు, రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగు బలప్రదర్శన పోటీలు నిర్వహించటం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఏ.నారాయణపురంలో 15న న్యూ కేటగిరి విభాగాలలో,16న సీనియర్ విభాగం ఎడ్ల బండ లాగుడు పోటీలు ఉంటాయన్నారు. ఆయా విభాగాల పోటీలలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు న్యూ కేటగిరి కి మొదటి బహుమతి హొండా యూనికార్న్ బైక్, రెండవ బహుమతి హొండా సీడీ 100 బైక్ మూడు నుండి 9 వరకు నగదు బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సీనియర్ విభాగంలో మొదటి బహుమతిగా రాయల్ ఎన్ఫీల్డ్ బైక్,2వ బహుమతిగా హొండా షైన్ బైక్,3 నుండి 9వరకు నగదు బహుమతులను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మొదటిరోజు ప్రారంభ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.16న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. వీటితోపాటు 15,16 న హార్స్ రైడింగ్ పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లాలోని రైతులతోపాటు ప్రజలంతా పాల్గొనాలని ఆయన కోరారు.

# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం : మంత్రి ఉషశ్రీ చరణ్



**రొద్దం, మేజర్ న్యూస్ :** జగనన్నను మళ్ళీ గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రొద్దం మండల పరిధిలోని తాడెంకిపల్లి, మోపరుపల్లి, కొత్తపల్లి, గౌరాజుపల్లి, రొద్దకంపల్లి గ్రామాలలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ప్రతి గ్రామంలోని ప్రజలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. మరొకసారి జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కొత్తపల్లి గ్రామంలోమంత్రి వైసీపీ జెండా ఎగరవేశారు. అనంతరం సచివాలయ సిబ్బంది మంత్రిని ఆహ్వానించి పుష్ప గుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప, సి నారాయణ రెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, కన్వీనర్ తిమ్మయ్య, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు జెట్టి మారుతీ రెడ్డి, ముఖ్య నాయకులు రాజారెడ్డి ఎన్. నారాయణరెడ్డి సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ఆర్‌సీపీ బీసీ వ్యతిరేక పార్టీ

**-టిడిపి అంటే బీసీ-బీసీ అంటే టిడిపి**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అని టికెట్ల కేటాయింపులో బీసీలకు వైఎస్ఆర్సిపిలో తీవ్ర అన్యాయం, అవమానం జరుగుతోందని తెలుగుదేశంపార్టీ నాయకులు వైసిపి పార్టీపై నిప్పులు చెరిగారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిలో టికెట్ కేటాయింపులో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయం, అవమానాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని,గత నాలుగున్నర ఏళ్లలో 26 మంది బీసీలను పొట్టన పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం దాదాపు 2,700 మంది బీసీలపై ప్రత్యక్షంగాను పరోక్షంగాను దాడులకు పాల్పడి గాయపరచడం జరిగిందని ఈ సందర్భంగా తెదేపా నాయకులు అన్నారు.అదేవిధంగా వైసిపి ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో 26,000 వేల మంది బీసీలపై వైసీపీ ప్రభుత్వం వివిధ రకాల పోలీస్ కేసులు పెట్టి బీసీలను ఇబ్బందులకు గురి చేసిన మాట వాస్తవమా కాదా అని తెదేపా నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు? ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలపై ఎనలేని ప్రేమను వలకపోస్తున్నట్లు నటిస్తున్న,జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత కర్నూలు ఎంపీ పద్మశాలి కులానికి చెందిన బీసీ నాయకుడు సంజీవయ్య కు ఎంపీ టికెట్ ఎందుకు నిరాకరించవలసి వచ్చిందో వైసిపి ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు.బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ఎన్టీఆర్ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, పని కుమార్, నాగుర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్ పోతుకుంట లక్ష్మన్న, బొట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్

**-జయహో బిసి మహాసభకు హాజరైన హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య..**



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ్ బీకే పార్థసారథి, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో జయహో బిసి మహాసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం లాంటిది, బీసీలను ఎమ్మెల్యేలుగాను ఎంపీలుగాను తయారుచేసిన ఫ్యాక్టరీగా టిడిపి అని ఆయన తెలిపారు. ఉన్నత స్థాయిలో ఉండే ప్రతి వంద మందిలో 50 మంది బీసీ లు ఉన్నారని ఆయన తెలిపారు. జనాభాలో 50% ఉన్న బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక వేసులుబాటు కల్పించి న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ మరియు చంద్రబాబు మాత్రమేనని వారు తెలిపారు. స్థానిక సంస్థల్లో 20% రిజర్వేషన్లు ఎన్టీఆర్ ప్రవేశపెడితే చంద్రబాబు 34 శాతానికి పెంచారని అయితే వైసిపి ప్రభుత్వం మాత్రం 24 శాతానికి తగ్గించి అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా నిలుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. మనందరం సమిష్టిగా కృషి చేసి వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉండాలంటూ వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా సామాజిక సమతా సంకల్పం ర్యాలీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో సామాజిక సమతా సంకల్పం ర్యాలీ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తం రెడ్డి కేత లోకేష్ పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని మానవహారం నిర్వహించారు. అనంతరం కమిషనర్, చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల స్మారక విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానం నందు ఈనెల 19వ తేదీ ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చందమూరి నారాయణ రెడ్డి, టిపిఆర్ఓ సుబ్బరాయుడు ,మెప్మా సిబ్బంది, వాలంటీర్లు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలి

**- డాక్టర్ ప్రియాంక**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆరోగ్యం పట్ల గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలను పాటించాలని మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, కార్యదర్శి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు మానవతా సేవా సంస్థ వారు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన అడవుల నాగేంద్రప్రసాద్ భార్య కీర్తిశేషులు అడవుల రమాదేవి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు మున్ముందు చేపడతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు నెలవారి పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి అర్బన్ హెల్త్ సెంటర్లో చేయించుకోవాలని, ప్రసవాలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఇచ్చు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కృష్ణయ్య, మంజునాథ్, సాయిప్రసాద్, రామకృష్ణ, చంద్రశేఖర్, నాగభూషణం తదితర సభ్యులు పాల్గొన్నారు.

# 400 మంది విద్యార్థులకు ఏక రూపదుస్తులు పంపిణీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనుములదొడ్డి ప్రాథమిక పాఠశాలలో 400మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. భవద్గీత ధ్యానపితామహుడు మహర్షి మహేష్ జన్మదిన వేడుకలను ఆయన ప్రియ శిష్యులు వేణు,రఘునాథ్, గోపాల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, కుందుర్పి సెట్టూరు మండలాల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, శ్రీధర్, ఏపీటీఎఫ్ జిల్లానాయకులు బోమయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహర్షి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేసుకున్నారు. అనంతరం ఎనుములదొడ్డి, బోధపల్లి, తెనగల్లు గ్రామాల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 400మంది విద్యార్థులకు తెల్లని ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం రఘునాథ్ రెడ్డి ఉపాధ్యాయునిలకు పది చీరలను పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ యోగాగురువు సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలకు టీడీపీ విశ్వవిద్యాలయం లాంటిది

**- సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీకే పార్థసారథి**

**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జి బీకే పార్థసారథి అధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గము, రొద్దం మండల చెక్ పోస్ట్ రైస్ మిల్ వద్ద జయహో బీసీ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ బిసిలకు తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం లాంటిదని పేర్కొన్నారు. బిసిలను ఎంఎల్ఏలు గానూ, ఎం.పిలుగానూ తయారు చేసిన ఫ్యాక్టరీగా టిడిపి అన్నారు. ఉన్నత స్థాయిలో ఉండే ప్రతి వందమందిలో 50 మంది బిసిలే ఉన్నారని తెలిపారు. బిసిలు టిడిపి వెంట ఉన్నారనే అక్కసుతో వారిపై జగన్ దండయాత్ర చేస్తున్నారని, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా నిలుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ఈరోజు జగన్ రెడ్డి బీసీ పదవులను వాడుకొని తాడేపల్లి ప్యాలెస్ ను వేదికగా చేసుకొని బీసీలపైనే దాడులకు పాల్పడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. మనమందరం సమిష్టిగా కృషి చేసి వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కురుబ, వక్కలిగా, కుమ్మర, సాధికారిక కన్వీనర్లు గంగలకుంట రమణ, పాండురంగప్ప, పోతులయ్య, జనసేన పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్, శ్రీనివాసమూర్తి,



గోవిందప్ప, కన్వీనర్లు, నరహరి, సిద్దయ్య, లక్ష్మి రెడ్డి, చిన్నప్పయ్య, రొద్దం నరసింహులు, ఈసీ హరీష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొన్నికోట సీనియర్ కళాకారులకు సన్మానం

నల్లమాడ ,మేజర్ న్యూస్ : మండలం లోని దొన్నికోట గ్రామంలో 133వ కళాభిషేకం కార్యక్రమం నిర్వహించా రు. తేనె తెలుగు కల్చరల్ చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు అంజనప్ప డైరెక్టర్ పెద్దరికం సాయి తెలిపారు.



నాటకం రంగం కనుమరుగ వుతున్న సమయం లో గ్రామాల్లోని యువ తరాన్ని ప్రోత్స హిస్తూ,సీనియర్ కళాకారులను సన్మా నిస్తూ మన తెలుగు సంస్కృతిని కాపాడా లనే ప్రయత్నంలో భాగంగా దొన్నికోట లోని సీనియర్ కళాకా రులు ఆలం సాహెబ్, గురువు కుళ్ళాయప్ప సన్మానించి, 10మంది కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ కార్యక్ర మానికి వైఎస్ఆర్సిపి నాయకుడు నాగరాజు నాయుడు అధ్యక్షత వహించగా, కళాకా రులు వెంకటస్వామి, శేఖర్, శ్రీనివాసులు మసక వంకపల్లి కిష్టప్ప తదితరులు పాల్గొ న్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు నాగరాజు నాయుడు మాట్లా డుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో పురస్క రించుకొని నాటకా లను ప్రదర్శించే ఆనవా యితీ కొనసాగుతూ వస్తోందన్నారు. ఈ సంక్రాంతి పండుగకు నాటకాన్ని ప్రదర్శిస్తు న్నామని కళాకారులు నిర్వహించే కార్యక్ర మాలలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం : ఎస్సై

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని పెద్దగుట్లపల్లి క్రాస్ వద్ద నల్లమాడ మండలా నికి చెందిన టి.ఆంజనేయులు అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా ముందస్తు సమాచా రంతో శుక్రవారం ౦ అదుపు లోకి తీసుకున్నట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ముద్దాయి నుండి మూడు బాక్సు లలో 288 ప్యాకెట్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వైసీపీ నాయకుడు మృతి.. పూల శ్రీనివాసరెడ్డి నివాళులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బత్తినివారి పల్లికి చెందిన వైకాపా నాయ కులు రామిరెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న వైసిపి సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు పక్కీర్రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట స్థానిక వైకాపా నాయకులు పాల్గొ న్నారు .



## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శంకర్ నివాసంలో స్వామి శుక్రవారం స్వా మి వివేకా నంద జయం తిని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం నాయకులు మాట్లా డుతూ దేశానికి స్వామి వివేకానంద ఆదర్శ పురుషుడిని , తరత రాలుగా మూఢ నమ్మకాలతో జీవిస్తున్న యువతరాన్ని మేల్కొ ల్పి యువత అను కుంటే ఏమైనా సాధిం చవచ్చు, దేశం అభివృద్ధి చెందాలంటే మొట్టమొదటగా యువత ముందుండాలని వారు ఎన్నో సభలు సమావేశాల్లో ప్రస్తావిం చారన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శ వంతంగా తీసుకో వాలని వారి జీవన విధానాన్ని వారు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యా తలు సంపాదించారని కొనియాడారు. వారు సభలు సమావేశాల్లో ముఖ్యంగా వారిని విమర్శించిన వారే వారి శిష్యులుగా చేరి వారి అడుగుజాడల్లో నడిచారని ప్రపంచంలో ప్రముఖంగా వారి పేరు ప్రస్తావిస్తారని భక్తులు గాని సేవకులు ఉండి పోయారని వారు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, దొన్నికోట కేశవ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పఠాన్ బాబా వలీ, కొక్కంటి మంజునాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్ర ,శ్రీనాథ్, కుటాలపల్లి మంజు నాథ రెడ్డి, హిందూ పూర్ పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షుడు అబ్బాస్ ఖాన్, డీలర్ సిద్ధప్ప, మైలే హరినాథ్ మారాల చిన్నా రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## మండల స్థాయి క్రికెట్ పోటీలు

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక క్రికెట్ మైదా నంలో శుక్రవారం క్రికెట్ మ్యా చ్లు హోరా హోరీగా సాగాయి. ముందుగా ఎంపీడీవో పూల నర్సింలు టాస్ వేసి మ్యాచ్లు ప్రారంభిం చారు. ఈ పోటీలలో కొర్తికోట గ్రామం టీంతో మల్లి రెడ్డిపల్లి గ్రామం టీం ఆడగా మల్లిరెడ్డి పల్లి గ్రామం టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు తప్పనిసరి పనులు కల్పించాలి

### – పీడీ విజయెంద్ర ప్రసాద్



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు ఎస్సి, ఎస్టీ కుటుంబాలు వలసలు పోకుండా స్థానికంగానే 100 రోజుల పనులు తప్పనిసరిగా కల్పించాలని పీడీ విజయంధ్రప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం రొళ్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో 17వ విడత సామాజిక తనిఖీపై ప్రజా వేదిక నిర్వహించారు. 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి 31 వరకు 10 పంచాయతీల్లో మొత్తం 436 పనులకు 68.85 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల్లో పనులు అడిగే కూలీలందరికి పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయకూడదని సిబ్బందికి పీడీ సూచించారు.. అవెన్యూ ప్లాంటేషన్ మరియు రైతుల పొలాల్లో మొక్కల పెంపకం నందు ఎక్కువగా మొక్కలు చనిపోయి దుర్వినియోగం అయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీ కవిత,వైస్సార్సీపీ కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, అంబుడ్స్మెన్ రమణ రెడ్డి, ఎంపీడీఓ ఆజాద్, ఏపీడీ లక్ష్మి నారాయణ, ఎస్ఆర్పీ కాంతయ్య, ఏపీఓ లు ఓబుళప్ప, నాగరాజు, సీరికల్చర్ ఏఎస్ఓ రామాంజి నాయక్, సర్పంచ్ ప్రకాష్, డిఆర్పీ లు, టీఏ లు, ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి



**లేపాక్షి మేజర్ న్యూస్:**–మండల పరిధిలోని పులమతి, కోడిపల్లి గ్రామపంచాయతీలలో శుక్రవారం నాడు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి లేపాక్షి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రతి గ్రామపంచాయతీ లోను అవగాహన కల్పిస్తూ అర్హత ఉండి ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు నమోదు చేసుకోలేని(లెఫ్ట్ ఓవర్ బెనిఫిషియరిష్) లబ్ధిదారులు కూడా అన్ని సంక్షేమ పథకాలను నమోదు చేసుకోవాలనే ప్రధాన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తుంది. ఈ యాత్ర లో మిగిలి పోయిన లబ్ధిదారులను గుర్తించి వారికి లబ్ధి పొందే విధంగా చేయడం ఈ యాత్ర ముఖ్య లక్ష్యం.ప్రధానంగా 17 కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల – ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాజ్ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం విశ్వకర్మ ,పీఎం కిసాన్ సమాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, హర్గర్ జల్ జల్ జీవన్ మిషన్,స్వామిత్వ యోజన, జన్ధన్ యోజన,అటల్ పెన్షన్ యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన,పీఎం ప్రణామ్,నానో సెటిలైజర్ ఇలా చెప్పుకుంటూ పోతే 600 పథకాలను ప్రజల కోసం తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ది అని తెలియజేశారు. అర్హులుగా ఉన్న ప్రతి వ్యక్తి కేంద్ర ప్రతకాలను ఉపయోగించుకొని సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో మన భారత ప్రధాని కృషి చేస్తున్నారు కాబట్టి ఆయనకు ప్రతి వ్యక్తి మద్దతుగా నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శివన్న, మెడికల్ డిపార్ట్మెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత, గ్రామ సర్పంచులు అశ్వర్థ నారాయణ, మంజునాథ్ , ఎంపీటీసీ సభ్యులు గంగాధర్ బిజెపి నాయకులు పిడి పార్థసారధి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యక్షులు అరవింద్, జిల్లా నాయకులు బాబు ప్రసాద్, నాగార్జున రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, కార్యకర్తలు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో 'గ్రామ పంచాయతీ స్థాయి సమీక్షా సమావేశం'

### – ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్** : చిలమత్తూరు మండలంలోని దేమకేతపల్లి, టేకులోడు, శెట్టిపల్లి, కోడూరు మరియు కోడికొండ గ్రామ పంచాయితీలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్, రాష్ట్ర గనులు, విద్యుత్ మరియు అటవీశాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ స్థాయి సమీక్షా సమవేశంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోడూరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాలను ప్రజలకు మాట్లాడుతూ అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాలను ప్రజలకు అందించి, పథకాల లబ్ది ప్రభుత్వం నుండి నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి అందించడం చాలా గొప్ప మార్పు అని, ఇది గాంధీజీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యమని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదేవిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కార్యకర్తలు అందరూ ఈ దిశగా పార్టీ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. చిలమత్తూరు మండల అభివృద్ధికి ఇప్పటికే అవసరమైన మేరకు నిధులను మంజూరు చేశామని తెలిపారు. మండల ప్రజల, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు చిలమత్తూరు మండలానికి భవిష్యత్తులో మరింతగా పూర్తి సహకారాలు అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిందూపురము నియోజక వర్గ సమన్వయకర్త దీపిక, హిందూపురము పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, రాష్ట్ర అగ్రో సంస్థ చైర్మన్ నవీన్ నిశ్చల్, కోండూరు వేణుగోపాల్ రెడ్డి, ఎంపిపి పురుషోత్తం రెడ్డి, కోడూరు సర్పంచ్ మురళిమోహన్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, చైర్ పర్సన్లు, స్థానిక జెడ్పిటిసి, ఎంపిపిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సిపి నాయకులు పాల్గోన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య..



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పూలుకుంట్లపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్(42) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహ త్యకు పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు మేరకు.. మృతుడు ప్రభాకర్ శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డా రన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తలుపులు పగలగొట్టి చూడగా మృతుడు ప్రభాకర్ అప్పటికే ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందారన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ బలరా మయ్య, సిబ్బంది గ్రామానికి చేరుకుని మృతి గల కారణాలు కుటుంబ సభ్యులతో అడుగి తెలుసుకు న్నారు. మృతుడు ప్రభాకర్ తండ్రి రామ చంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశా మని ఎస్ఐ తెలిపారు. పోస్టు మార్టం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు పోలీసులు తెలిపారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కాల్వ

**రాయదుర్గం మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2024 సంవత్సర క్యాలెండర్ ను మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసేలా వాస్తవాలను ప్రచురించడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని కొనియాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఏప్పటికప్పుడు ఎండగాడుతూ వార్తలను ప్రచురిస్తోందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత దిన దినఅభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రాయదుర్గం విలేకరులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కదిరిలో కక్ష సాధింపు రాజకీయాలు..!

- వైసీపీ అధిష్టానం..ఓ మంత్రి ఆదేశాలతో వైసీపీ నాయకులపైనే కక్ష సాధింపు..!
- నాయకుల క్వారీలపై మైన్స్ అధికారులు దాడులు..పాఠశాలను డీఈఓ తనిఖీలు.. నోటీసులు జారీ
- పార్టీకి సేవ చేస్తే ఇచ్చిన బహుమానమా..అంటూ విస్మయం వ్యక్తం చేస్తున్న నాయకులు
- త్వరలో కదిరిలో మంత్రి పెద్దిరెడ్డి రెండు రోజుల పాటు మకాం?
- సంక్రాంతి తర్వాత తెదేపాలోకి చేరేసేందుకు సిద్దమైన పలువురు నాయకులు ?

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :**
ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే కదిరి నియోజకవర్గం... నేడు వైసీపీ అధిష్టానం, ఓ మంత్రి కలిసి సొంత పార్టీ నాయకుల ఆర్థిక మూలాలను దెబ్బతీసేలా కక్ష సాధింపు చర్యలు పాల్పడడంపై ఆ పార్టీలో ముఖ్యమైన నాయకులలో అలజడి మొదలైంది. గత రెండు రోజుల క్రితం మైన్స్ శాఖ అధికారులు తనిఖీలు పేరిట అధికార పార్టీ నాయకుల క్వారీలపై దాడులు చేయడంపై నియోజకవర్గంలోని అధికార పార్టీలోని నాయకులను విస్మయానికి గురి చేసింది. కదిరి పట్టణంలోనే ప్రముఖ విద్యా సంస్థలలో ఒక్కటైన వాల్మీకి పాఠశాలపై శ్రీ సత్యసాయి జిల్లా డీఈఓ మీనాక్షి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, పాఠశాల యజమానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసిందే. దాదాపుగా 12 సంవత్సరాలు వైసీపీ పార్టీ స్థాపించినప్పటి నుండి నియోజకవర్గంలో వైసీపీ నాయకుడు, ఓ పాఠశాల యజమానికి పోటీ పడి పార్టీని బలోపేతం చేయడం జరిగింది. అలాంటి నాయకుల పైనే ఓ నాయకుడు మంత్రికి ఉప్పందించి వారిపై కక్ష సాధింపులకు మంత్రి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంపై ఆ నాయకులు తీవ్రంగా మదనపడుతు న్నారు. తాము కాలికి బలపం కట్టుకొని పనిచేస్తే.. తీరా మాకు వైసీపీ ఇచ్చినా బహుమనామా..? అంటూ వారి అనుచరులు వద్ద నాయకులు వాపోయి నట్లు సమాచారం. ఇప్పటికే ఆ నాయకులు కదిరి నియోజకవర్గ తెదేపాలోకి చేరడం దాదాపు ఖాయ మైంది. త్వరలోనే పార్టీ అధినేత చంద్రబాబు నాయు డు సమక్షంలో పార్టీలోకి చేరేందుకు సిద్దమ య్యారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని ఓ వైసీపీ నాయకుడు ఆ నాయకులు ఆర్థిక మూలాలను దెబ్బ తీయడానికి మంత్రికి దృష్టికి తీసుకెళ్లి కక్ష సాధింపుకు ఆజ్యం పోసినట్లు కదిరిలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డికి వచ్చే ఎన్నికలలో సామాజిక వర్గాల పరంగా టికెట్ నిరాకరిస్తూ.. మైనార్టీలకు కేటాయిస్తు న్నామని ఎమ్మెల్యేకు వైసీపీ అధిష్టానం పేర్కొంది. ఇందులో భాగంగానే కదిరికి చెందిన మైనా ర్టీ నాయకుడు మక్బూల్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగింది. దీనితో ఎమ్మెల్యే వర్గంలోని కౌన్సిలర్లు, మండలాల్లోని పలువురు ప్రజా ప్రతినిధులు రాజీనామాలు సైతం చేయడం జరిగింది. వీటికి ఖాతరు చేయని పార్టీ అధిష్టానం పార్టీ నాయకు లంతా మక్బూల్‌కు సహకరించాలని సూచించడంతో కొందరు ఆయన వెంట నడుస్తుండగా.. తమ సేవల ను పార్టీ అధిష్టానం గుర్తించపోవడంపై తీవ్రంగా మం డిపడ్డ నాయకులు తమ దారి తాము చేసుకోవడానికి సిద్దమయ్యారు. సంక్రాంతి పండుగ తర్వాత నియోజక వర్గంలోని పలువురు వైసీపీ నాయకులు తెదేపా చేరే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులే పేర్కొంటు న్నారు. వైసీపీ ఎన్ని ఇబ్బం దులకు గురి చేసినా కూడా తాము ఇక పార్టీ జెండాను మోయలేము అన్న భావనలో పలువురు వైసీపీ నాయకులు బహిరంగం గానే పేర్కొంటు న్నారు. త్వర లోనే మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కదిరిలో మకాం వేస్తున్నారని, నియోజకవర్గంలో పర్యటిస్తారని వైసీపీ నాయకుల సమాచారం. మంత్రి పర్యటనతో మరింతి ఒత్తిడులు, బెదిరింపులు ఉంటాయని వైసీపీ నాయకు లు ఆరోపణగా ఉంది. అయినా కూడా మంత్రికి భయపడ మని, ఏం చేసినా కూడా తాము పార్టీ మారడం ఖాయమనే భావనలోనే కొందరు వైసీపీ ముఖ్య నాయ కుల అనుచరులు పేర్కొంటున్నట్లు సమాచారం. ఏదీ ఏమైనా గురువారం కదిరిలో మైన్స్ అధికారులు క్వారీ లపై దాడులు.. సత్యసాయి జిల్లా డీఈఓ పాఠశాలల తనిఖీలు ఉన్నతాధికారుల ఒత్తిడితోనే జరిగినట్లు పట్టణంలో చర్చానీయాంశంగా మారింది.




క్వారీపై దాడులు చేస్తున్న విజిలెన్స్ అధికారులు (ఫైల్‌ఫోటో), కదిరిలో ప్రముఖ ప్రైవేటు పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఈఓ (ఫైల్‌ఫోటో)

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాం : ఎమ్మెల్యే

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలం లోని బందారు చెట్లపల్లి వరకు రూ. 30 లక్షల రూపాయలతో నూత నంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను శుక్రవారం కదిరి శాసన సభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి సహకారం తో కదిరి నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి అప్రోచ్ రోడ్లు వేసుకో గలిగామన్నారు. నేడు 100 సంవత్సరాల పాటు మన్నికతో బందారుచెట్లపల్లి గ్రామానికి రూ. 30 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించుకుంటున్నామన్నారు. గత 30 సంవత్సరాలలో ఎన్న డూ జరిగినటువంటి అభివృద్ధిని కేవలం నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగనన్న నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా కూడా అభివృద్ధి అంటే ఏమిటో మనకే అర్థమ వుతుందన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చేందుకు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకు రావడం, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా గల నాలుగు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించా రన్నా రు. నేడు ప్రజలకు ప్రభుత్వం నుండి అందవలసిన ప్రతి కార్యక్రమం కూడా వారి ఇంటి వద్దకి అంద జేయడం జరుగు తున్నదన్నారు. ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా నాయకుడిగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాము, ఎంపీడీవో ఆదినారాయణ, ఇతర అధికారులు వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# పోలింగ్ స్టేషన్‌లలో అన్ని వసతులు కల్పించాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**ఉరవకొండ మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ లలో అన్ని వసతులు కల్పించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లోని ఉరవకొండ పట్టణం, బూదిగవి, పాల్తూరు-2, తదితర గ్రామాల్లో పలు పోలింగ్ స్టేషన్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ స్టేషన్ లలో కనీస సదుపాయాలు ఉన్నాయా లేదా, పోలింగ్ స్టేషన్లు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎంత దూరంలో ఉన్నాయి, తదితర వివరాలను జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ లలో లైటింగ్, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, అన్ని రకాల వసతులు కల్పించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి(ఐఏఎస్), తహసీల్దార్ లు శ్రీధర్ మూర్తి, ఈరమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

**అమడగూరు, మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని గుండువారిపల్లి గ్రామ పంచాయతీలో భార త్ సంకల్ప యాత్రను శుక్రవారం కళాకారులు పాటలు రూపంలో కేంద్ర ప్రభుత్వం చేప ట్టిన వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా పలువురు వక్త లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండువారిపల్లి సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలపై అపోహలను తొలగించాలి

**- సబ్ జైలు మాజీ అధికారి వెంకటేశ్**



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** ఈవీఎంలపై దేశవ్యాప్తంగా కొందరు మేధావులు వ్యక్తం చేస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సబ్ జైలు మాజీ అధికారి, టిడిపి నాయకులు వెంకటేష్ లు పేర్కొన్నారు. గురువారం ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలలో కొన్ని లోపాల వల్ల కొన్ని రాజకీయ పార్టీలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని అందుకు న్యాయవాదులు కూడా సాంకేతిక పరమైన ఇబ్బందులపై నినదిస్తున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలా ఈవీఎంలపై అనుమానాలను వ్యక్తం చేసే మేధావులు న్యాయవాదులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎందుకంటే దేశ భవిష్యత్తు కోసం న్యాయవాదులు పోరాటం చేస్తున్నారు. ఈవీఎంల ద్వారా జరిగే అనర్థాలను బయట పెట్టగలమని మేధావులు న్యాయవాదులు పేర్కొనడం శుభ పరిణామ మన్నారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ఈవిఎంలపై వచ్చు అనుమానాలను బయటకు తీసే అవకాశం కూడా లేకపోలేదు అన్నారు. అంతేగాక బ్యాలెట్ పేపర్ దేశ మొత్తం మీద ఒకేసారి ఎలక్షన్స్ జరిగినప్పుడు వారం లేక పది రోజుల్లో పోలింగ్ మరియు కౌంటింగ్ ముగియను అమెరికా రష్యా జపాన్ వంటి దేశాలు పోలింగ్ మరియు కౌంటింగ్ పది పదిహేను రోజుల్లో ముగిసే లా ఏర్పాటు చేస్తుంటే భారతదేశంలో ఎలక్షన్ జరిగిన తరవాత రోజుల తరబడి కౌంటింగ్ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడడం సిగ్గుచేటన్నారు. తొందరగా పోలింగ్ కౌంటింగ్ వారం పది రోజుల్లో ముగిసేటట్లు చూడాలేని ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈవీఎం వల్ల డబ్బులు పోవడం గాక దేశ ప్రజల భవిష్యత్తును నెలలకొద్ది మరియు కౌంటింగ్ జరుగును అంత లోపల ప్రజలు వేల కోట్ల రూపాయలు బెట్టింగుల రూపంలో పోగొట్టుకొనే దౌర్భాగ్యపు స్థితికి చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా బెట్టింగులను అరికట్టాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. బెట్టింగుల ద్వారా ఓడిపోయిన సర్వం కోల్పోయి ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సుప్రీంకోర్టు న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీలు మద్దతు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి వ్యక్తి మానవ సేవను అలవర్చుకోవాలి

**- శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి మానవ సేవను అలవర్చుకోవాలని, అప్పుడే మానవతా విలువలను పెంపొందించినట్లు అవుతుందని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని 360 మందికి భోజనపు ప్యాకెట్లను, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ అన్నదాతగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ భర్త వెంకటస్వామి వారి సహకారంతో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు అభినందించదగ్గ విషయమని తెలుపుతూ, వారికి ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

**రైలు ప్రయాణికులకు అల్పాహారం పంపిణీ :** శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హౌరా ఎక్స్ప్రెస్ కు పాడేరు పోవు సాయి భక్తులకు 110 మందికి అల్పాహారములు పంపిణీ



చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సాయి భక్తులు భజన మండలి వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీనివాస డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాల యందు జాబ్ మేళా కార్యక్రమానికి మంచి స్పందన రావడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆల్ ఎస్ ఈ సి కంపెనీ చెన్నై హెచ్ఆర్ మహమ్మద్ ఫాజిల్ రోషన్ జమీర్ వివరాల మేరకు మొత్తం 62 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 15 మంది ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. ఎంపికైన వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ప్లేస్మెంట్ అధికారి బాబా ఫక్రుద్దీన్ కంప్యూటర్ లెక్చరర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్పీ సర్కిల్లో గల శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో యువజన దినోత్సవ వేడుకలు, వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువ శాతం యువత గల దేశం మన భారతదేశమని, యువత మంచి మార్గదర్శకముతో ముందుకు నడిస్తే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. స్వామి వివేకానంద ప్రసిద్ధిగాంచిన హిందూ యోగి అని ఇతను రామకృష్ణ పరమహంస ప్రియా శిష్యుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ జగదీష్, అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్ వలి**



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఆనందం కలుగుతుందని ఎంపీపీ రమణా రెడ్డి, కన్వీనర్ హైదర్ వలి తెలిపారు. శుక్రవారం ఆడుదాం ఆంధ్రలో భాగంగా క్రికెట్ ఫైనల్ పోటీలను ఎంపిడిఓ శకుంతల ఆధ్వర్యంలో పీ.ఈ.టి షఫీ నేతృ త్వంలో నిర్వహించారు. ఫైనల్ యందు పంతుల చెరువు, తలమర్లవాండ్ల పల్లి జట్లలు తలపడగ తలమర్లవాండ్ల పల్లి సచివాలయం పరిధి లోగల జట్టు విజయం సాధించారు. ఇరు జట్లుకి సీల్డ్ లను ప్రజా ప్రతినిధులు, అధికా రులు చేతులు మీదుగా అందిం చారు. వారు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో పండు గ వాతావరణం తీసుకొచ్చారని, గ్రామీణ యువతలో క్రీడా నైపుణయాన్ని వెలికితీసి వారి ప్రతిభ ను గుర్తించితగిన న్యాయం చేస్తున్నా రని, ప్రతి గ్రామంలో సచివాలయల నుంచీ ప్రజాపాలన అంది స్తున్నారని, మన రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును ఇరురాష్ట్రాలు పాటిస్తున్నాయని తెలిపారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కు కృషి చేస్తున్న జగన్నను మరోసారి ఆశీర్వదిం చాలని కోరారు. సర్పంచ్ పంచ రత్నమ్మ, వైస్ఎంపీపీ నారాయణ స్వామి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, ఎంపీటీసీ రఫీ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి, జే.సి.యస్ కన్వీనర్ రాజశేకర్, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, కార్యదర్శి రమణప్ప నాయుడు, వాలింటర్లు, గృహసారథులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో వివేకానంద జయంతి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారంస్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద (జనవరి 12, 1863 – జూలై 4, 1902), (బెంగాలీలో 'షామీ బిబేకానందో') ప్రసిద్ధి గాంచిన హిందూ యోగినీ. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా అని, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్, దుద్దేకుంట తిమ్మప్ప, అశోక్, లక్ష్మన్న, వన్నూరు స్వామి, గడ్డం వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని అశోక్ నగర్ లో వివేకానంద పార్కు లో వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి ,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు ,ఆర్ఎస్ఎస్ లక్ష్మణ్ , హెూమియో డాక్టర్ కుమారయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గురుస్వామి హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ హైందవ సంస్కృతి గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేప్పిన యోధుడు,శరీర ధృడత్వము యోగ ఆసనాలు పాత్ర గురించి, రాజా యోగము మరియు భక్తి యోగము గురించి పశ్చిమ దేశములకు గొప్ప గా తెలియాచేసి దేశమునకు గొప్పగా పేరు తెచ్చారనీ కొనియాడారు. స్వామి వివేకానందు ప్రేరణను, చైతన్యాన్ని ప్రస్తుత భారతదేశ యువత అందిపుచ్చుకోవలసిన అగత్యం ఎంతైనా ఉందని మార్గ నిర్దేశం చేశారు.దాదాపు 200 మంది పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు. 2005 వ సంవత్సరం నుండి వివేకానంద జయంతిని నిర్వహిస్తూ, వివేకానందుని భావజాలాన్ని సమాజానికి తెలియజేయడంలో వివేకానంద యోగ కేంద్ర పాత్ర ప్రశంసనీయమైనదని తెలియజేశారు .ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా నుండి నరసింహులు ,సుబ్బరాయుడు, ఈశ్వరయ్య ,ప్రభావతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వికానంద యోగ కేంద్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్దేశించిన యోగ సిలబస్ లో జిల్లాస్థాయి యోగ పోటీలను సరస్వతి విద్య మందిర్ లో జి. ముత్యాల రెడ్డి గౌరవ అధ్యక్షులు ఏటీపీ యోగసానా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ప్రారంభించిన్నారు. వివేకానంద యోగ కేంద్రం తరఫున ఏం రాజశేఖర్ రెడ్డి, మారుతిబీ ప్రసాద్, పుల్లయ్య , తారక రామయ్య, నాగభూషణం మరియు జడ్జెస్ గా గురు రాజా రావు, కృష్ణ వేణి, రత్నమయ్య ,పరమేశ్వర్ రెడ్డి, చిదంబరయ్య మొదలగు వారు పాల్గొన్నారు.



## 32వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని గత 32 రోజులుగా అంగ న్వాడి కార్యకర్తలు, ఆయాలు సమ్మె చేస్తు న్నారు. ప్రభుత్వం ఇంతవరకు స్పందిం చుకోవడం ఏమిటని వారు ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం అమలు చే యాలని వారి డిమాం డ్ చేశారు. కార్యకర్తలు పట్టిన సమ్మెకు మొదటి రోజు నుండి నేటి వరకు సిఐటియు పలికి వారి వెన్నంటే నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు కుల్లా యప్ప, అంగన్వాడి కార్యకర్తలు, రంగమ్మ, మణిమాల ఆదిలక్ష్మి, వరలక్ష్మి ఆశీర్వాదమ్మ, అరుణమ్మ, సుకన్య, తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## రాజకీయంగా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి



పుట్టపర్తి మేజర్ న్యూస్: మాదిగలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పిం చాలని ఎమ్మార్పీ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తిలో ఎమ్మార్పీ ఎస్ నాయకుడు బేకరీ గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర,ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బిసిఆర్ దాస్, కేపీ నారాయణస్వామి, నాగరాజు తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఆరు లక్షల మంది మాదిగలు ఉన్నారని, జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలన్నారు. అనాదిగా మాదిగలను ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని, అక్కడక్కడ మాలలకు ప్రాధాన్యత ఇస్తు మాదిగలను విస్మరిస్తున్నారన్నారు. ఈనెల 31న అనంతపురంలో జరిగే మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా మాదిగలంతా ఏకమై తమ సత్తా చూపించాలన్నారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతూనే ఉన్నామని, రాజకీయ పార్టీలు ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ఏ పార్టీ మాదిగలను గుర్తిస్తుందో ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న,కంబదూర్ జడ్పిటిసి నాగరాజు, ఎస్.టి.డి నరసింహులు, రామాంజనేయులు, కదిరప్ప లు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించారు. టవర్ క్లాక్ కూడలిలో స్వామి వివేకానంద విగ్రహంకు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారులు టి.వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుని జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని, ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద అని, అధర్మాన్ని అంతమందించి ధర్మం వైపు దేశం అడుగులు వేసే విధంగా కృషి చేసిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షురాలు కే. కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ మన దేశాన్ని మన భరతమాతను బంగారు రథంపై ఊరేగించాలని దేశం ఉజ్వల భవిష్యత్తుకై కలలు కన్నా మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సలహాదారు లు శ్రీ టి. వెంకటేశ్వర ప్రసాద్ , రాష్ట్ర కార్య దర్శి బి.రాజేంద్రప్రసాద్ అనంతపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కే.కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఈ.ఎర్రిస్వామి ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, వేణుగోపాల్, ఆదిశేషు, సత్యసాయి జిల్లాకు చెందిన ఉపాధ్యక్షులు టి.సత్యనారాయణ, వరద రాజులు, జైపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ నిధులు రూ.988 కోట్లు మరోసారి దారి మళ్లింపునకు ప్రయత్నం

### – రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి

శింగనమల మేజర్ న్యూస్ : తాజాగా 4రోజుల క్రితం గ్రామాల అభివృద్ధికి కేంద్రం పంపిన 988 కోట్లు రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించాలని చూస్తోందనీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా దొంగిలించిన 600 కోట్ల రూపాయలు 4రోజులలో మా గ్రామ పంచాయతీల మండల పరిషత్తుల,జిల్లా పరిషత్ ఖాతాల్లో జమ చేయాలనీ లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లతో కలిసి తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఆధ్వర్యంలో ముట్టడించి మా తడాఖాను రాష్ట్ర ప్రభుత్వానికి రుచి చూపిస్తామని హెచ్చరిస్తున్నా ము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12, 918 గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022బి23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ విడత నిధులు 988 కోట్ల రూపాయలను తాజాగా 4 రోజుల క్రితం సర్పంచులకు, ఎంపిటిసి లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీ లకు ,జిల్లా పరిషత్ చైర్మన్ లకు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు మాకు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం తెలిసినది. కానీ కేంద్రం పంపిన 988 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 393 కోట్ల రూపాయలు మాత్రమే ఖాతాల్లో జమ చేసినది.కానీ మిగిలిన 600 కోట్ల రూపాయలను మా పంచాయ తీలకు ఇవ్వకుండా దొంగిలించి దారి మళ్లించి వేసిందన్నారు .రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న ఈ దారుణాన్ని ఆంధ్రప్ర దేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యతిరేకిస్తుందని తెలిపారు. గతంలో కూడా ఐదే విధంగా రూ.8629 కోట్ల రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం దొంగి లించిన విషయం అందరికీ తెలిసిందే. ఆ 8629కోట్ల రూపాయాలు తిరిగి మా గ్రామ పంచాయతీ లకు ఇవ్వాలని మేము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఆ నిధులు ఇవ్వక పోగా తాజాగా 600కొట్లు దొంగిలించడం దారుణం.తాజాగా మరియు పాత దొంగిలించిన నిధులు జమ చేసేంతవరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ , రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## 25న జిల్లా మహిళా సదస్సు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 25న ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షు రాలు స్వతంత్ర కుమారి అధ్యక్ష తన అనంత పురం జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ హాల్ లో జరిగే జిల్లా మహిళ సదస్సును జయప్రదం చేయాలని మహిళ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. వీహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఏదో ఒక మూలన మహిళలపై దాడులు అత్యాచారాలు వరకట్న వేధింపులు అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. నిర్భయ చట్టం దిశ చట్టం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ ఎక్కడ కూడ మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రసంగాలలో మాత్రమే నేతలు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెపుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి ,వీహెచ్పీఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ, జిల్లా మహిళ నాయకురాలు ఈశ్వరమ్మ , వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, స్వరప్పా వీహెచ్పీఎస్ నగర్ కమిటీ అధ్యక్షులు నాగరాజు, మైనార్టీ సంఘం నాయకుడు నిషార్ అహమద్, డిసిసి నాయకులు శివరాంపేట, ఆంజనేయులు , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనే యులు, మరుగుజ్జు సంఘం అధ్యక్షులు మద్దిలేటి పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులు లేకుండా ప్రజావేదిక

**– గ్రామసభలకు హాజరుకాని అబ్జర్వర్లు**

**– సోషల్ ఆడిట్ ఖర్చు రూ.60844, ఉపాధి అవినీతిరూ.31578**



అగళి మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ సామాజికతనికి ప్రజా వేదికలో ప్రజాప్రతినిధులు ఎవరూ లేకుండానే ప్రజా వేదికను అధికారులు నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ప్రజావేదికను నిర్వహించారు. పంచాయతీల వారీగా జరిగిన పనుల వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. 2022 నుంచి2023 వరకు జరిగిన 480 పనుల్లో రూ 31578 రూపాయలు దారి మళ్లీనట్లు గుర్తించారు. ఆ మొత్తాన్ని సంబంధిత సిబ్బంది నుంచి రికవరీ చేయాలని పిడి విజయ ప్రసాద్ ఆదేశించారు. అదేవిధంగా 16వ సోషల్ ఆడిట్ నివేదికలో ఏపీఓ శివన్నరూ.1660, టి ఏ దివాకర్ రూ.2200, శ్రీనాథ్ టెక్నికల్ అసిస్టెంట్ రూ.6290, సతీష్ బాబు రూ.1000,రవిచంద్ర కంప్యూటర్ ఆపరేటర్ రూ 1600 జయ రంగప్పరూ 1000, రవి ఫీల్డ్ అసిస్టెంట్ రూ.40 00,నాగప్ప ఫీల్డ్ అసిస్టెంట్ రూ.8620, రంగనాథప్ప మేట్ రూ 13330 రూపాయలను ఇంకను రికవరీ చేయాల్సి ఉంటుందని వీరికి జీతాలు నిలిపివేయాలని పిడి విజయప్రసాద్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయప్రసాద్,డి వివో రమణారెడ్డి, ఏపీడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రవి ప్రసాద్, ఏపీవో శివన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబికా లక్ష్మీనారాయణకు ఎంపీ టికెట్ కేటాయించాలి - వాల్మీకి సంఘం నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంట్ పరిధిలో మెజారిటీ వర్గాలైన వాల్మీకి బోయలు 1983 టీడీపి ఆవిర్భావం నుండి పార్టీ కి వెన్నెముకల పార్టీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తు ప్రతి ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు పడుతున్నారని వాల్మీకి సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపూర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 3,00,0000 పైగా, హిందూపూరం నియోజకవర్గం పరిధిలో 50000 పై చిలుకు, కేవలం చిలమత్తూరు మండలం దాదాపు 16000 వాల్మీకి బోయ ఓటర్లు వున్నారని, కావున అత్యంత వెనుకబడిన మా వాల్మీకి బోయ వర్గానికి చెందిన బలమైన స్థానిక నాయకుడు అంబికా లక్ష్మీనారాయణను ఎంపి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంబికా లక్ష్మీనారాయణ ఈ పార్లమెంట్ పరిధిలో అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటు అంబికా ఫౌండేషన్ ద్వారా విద్య, ఉద్యోగం, వైద్యం అందించారు. వైస్సార్సీపీ పార్టీ కూడా మా వాల్మీకి బోయల్ని అకర్శించడానికి ఉమ్మడి అనంతపూర్, కర్నూల్ జిల్లాలో 2 ఎంపి, 2 ఎమ్మెల్యేల, అభ్యర్థులను ఖరారు చేసింది. ఇందులో భాగంగా వైస్సార్సీపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను బరిలో దించింది. కాబట్టి కచ్చితంగా మా బోయ వర్గానికి చెందిన అంబికా లక్ష్మీనారాయణకు ఎంపి టికెట్ ఇస్తే. పూర్తి మెజార్టీ తో గెలిపించుకుంటాము అలాగే హిందూపురం పార్లమెంట్ పరిధిలో బరిలో వున్నా టీడీపి అభ్యర్థులు తమ వంతుగా అత్యధిక మెజారిటీ తో గెలుపొందుతారు అని తెలియచేస్తున్నాను. గత 10 సంవత్సరాలు నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గ పాల్గొంటు, ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్నారు. పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బలమున్న వ్యక్తి అంబికా లక్ష్మీనారాయణను పార్టీ అధిష్టానం గుర్తించి కచ్చితంగా ఎంపి టికెట్ ఇవ్వాలని మీడియా ద్వారా వాల్మీకి సంఘం తెలియచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు పాల డైరీ వెంకటేశులు, చిన్నప్ప, కోడూరు లింగప్ప, ఆంజనేయులు, గంగాధర, నాగేంద్ర, నరేంద్ర, రమేష్, మీసేవ సూరి, నారాయణస్వామి, మోరసలపల్లి అంజి, ఆదినారాయణ, రామంజి, కిష్టప్ప, మూర్తి, తదితరులు పాల్గొన్నారు



## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని ఇనగలూరు గ్రామ వాలీబాల్ టీం వర్సెస్ కొండకుమర్ల వాలిబాల్ టీం కి మధ్య జరిగిన మండల స్థాయి ఫైనల్ మ్యాచ్ లో ఇనగ లూరు టీం విజేతగా నిలిచింది. ఇనగలూరు వాలీబాల్ ప్లేయర్స్ సాధించిన విజయానికి మండల ఎంపీడీవో సిద్ధారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఇనగలూరు డిజిటల్ అసిస్టెంట్ చౌడ ప్ప , వ్యాయామ ఉపా ధ్యాయులు దాన మయ్య, గోపీనాథ్, బాబావాలి సమక్షంలో విజేత టీం కెప్టెన్ సురేష్ సంబందిత అధికారులు ధన్య వాదములు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా హర్షద్వానాలు తో ఆనందం వ్యక్తం చేశారు.

## ఆస్తికోసం భర్తను హతమార్చిన భార్య..

**– సహకరించిన కొడుకు, కుమార్తె – నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తాళి కట్టిన భార్య, కడుపున పుట్టిన కొడుకు, కుమార్తె మరో ఇద్దరితో కలిసి ఆస్తి కోసం కన్న తండ్రిని హత్య చేసిన కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు ముదిగుబ్బ సిఐ యతేంద్ర విలేక రుల సమావేశంలో తెలిపారు. %వా% వివరాలు ఇలా ఉన్నాయి. మండ ల పరిధిలోని నాగారె డ్డిపల్లికి చెందిన బలం పాపిరెడ్డి అనే వ్యక్తి గత నవంబర్ మాసం నుండి కనిపించడం లేదని, అతని అన్న కృష్ణారెడ్డి జనవరి నెల లో పట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా నాగారెడ్డి పల్లిలో విస్తృత స్థాయిలో అను మాని తులను విచారిస్తుం డగా హత్యకు కార కులైన వారు భయపడి స్థానిక వీఆర్వో ద్వారా లొంగిపోయారన్నారు. ఈ మేరకు కేసు నమో దు చేసి నిందితులను రిమాండ్ పంపడం జరిగిందన్నారు. హత్య కు గల కారణాలను బాధితులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయన్నారు. నాగారెడ్డిపల్లికి చెందిన పాపిరెడ్డి పేరిట కొంత భూమి ఉందని అందు లో కొంత భూమిని కుమార్తె పేరిట మార్చా లని, మరికొంత భూమి ని విక్రయించి ఇంటి నిర్మాణం చేసిన అప్పు లను తీర్చాలని మృ తుని భార్య లక్ష్మీదేవి, కుమారుడు వెంకటే శ్వర్ రెడ్డి, కుమార్తె తేజవతి ఒత్తిడి చేయగా దానిని పాపి రెడ్డి తిరస్కరించారని, పాపిరెడ్డి అడ్డు తొలగిం చడానికి భార్య, కొడుకు, కుమార్తె అదే గ్రామానికి చెందిన శివా రెడ్డి, జయ రాములు అనే వ్యక్తులకు సుమారు 1,70,000 సొమ్ము అందించి ఒప్పందం చేసుకు న్నారన్నారు. ఇందులో భాగంగా పై ఇరువురు 10వ తేదీన మద్యం సేవిద్దామని రావాలంటూ గ్రామ సమీపం లోని మద్దిలేరు వాగు వద్ద ఉన్న చీకిరేవు కుంట వద్ద మద్యం తాపించి బండరా యితో కొట్టి హత్య చేశారన్నారు. అనం తరం గుట్టపై గుబు రుగా ఉన్న గడ్డిలో పూడ్చి పెట్టారన్నారు. హత్య జరిగిన స్థలాన్ని సందర్శించి శవాన్ని పోస్టుమార్టంకు పంపడం జరిగింద న్నారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ట్రైనీ డిఎస్పి, పట్నం ఎస్సై, సీఐ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

# సమాన హోదా, హక్కులు కల్పించాలి





**– డిఈవో, ఏపీసీలకు ఎంఈఓ2 ల విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మండల స్థాయిలో ఎంఈఓ 1 తో సమానంగా హోదా, హక్కులు కల్పించాలని ఎంఈఓ 2 లు డిఈవో వి. నాగరాజు, సమగ్ర శిక్ష ఏపీసి వరప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఉదయం ఉపాధ్యాయ భవన్ లో ఎం ఈ ఓ 2 లు సమావేశమై సమస్యలపై చర్చించారు. మాట్లాడుతూ మండలానికి ఇద్దరు ఎంఈఓ లు ఉన్నారనీ, సమాన హోదా సమాన హక్కులు కల్పించాలన్నారు.ఎంఈఓ 2 ల పై పంచాయతీరాజ్ ,రెవెన్యూ అధికారుల పెత్తనం లేకుండా చూడాలనీ కోరారు.ఎంఆర్సి సిబ్బంది సి ఆర్ ఎం టి లు లు, ఐఇఆర్పీల జీతాల క్లెయిములు, వర్క్ డన్ స్టేట్మెంట్ల లో ఎంఈఓ 2 సంతకం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కొన్ని మండలాలలో ఎంఈఓ 1 లు ఎంఈఓ2 లకు సహకరించడం లేదనీ వారు వివరించారు.జిల్లా విద్యాశాఖ ఎండిఎం, సమగ్ర శిక్ష ఐటీ సెల్ విభాగం వారు కేవలం ఎంఈఓ 2 లకు మాత్రమే ఫోన్లు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారనీ, కిందిస్థాయి వారితో కోఆర్డినేషన్ చేసుకోలేక పోతున్నారని తెలిపారు.ఎంఆర్సి గ్రాంట్ అకౌంటు హోల్డర్ గా ఎంఈఓ 2 కూడా ఉంచాలని వారు కోరారు. నూతనంగా పోస్ట్ క్రియేట్ చేశానీ ఎంఈఓ 2 కి ఒక కంప్యూటర్, ప్రింటర్ ,టేబుల్, కుర్చీ ,అల్మర తక్షణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంఆర్సి నందు సరైన సదుపాయాలను ఎంఈఓ 2 లకు కల్పించాలన్నారు.జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షలలో అన్ని రకాల స్కీములను అమలు చేస్తూ జిల్లాను ఉన్నత స్థాయిలో పెడుతున్న ఎంఈఓ 2 లకు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డులు ప్రకటిం చాలనీ కోరారు.డీఈఓ ఆఫీస్ ఐటీ సెల్ , ఎస్ఎస్ఏ సెక్టోరల్ , అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్లు కేవలం ఎంఈఓ2 లతో ఫోన్లో మాట్లాడ టమే కాకుండా ఎంఆర్సి సిబ్బంది సీఆర్పీలతో కూడా మాట్లాడాలనీ తెలిపారు. ఎంఈఓ 2 ల జీతాలు, ఇంక్రిమెంట్లు ఇతర బిల్లులు డి వై ఈవో ల సహకారంతో ఏడి 1 నుండి త్వరితగతిన మంజూరు అయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎంఈఓ 2 లకు సంబంధిం చిన జడ్పీ పిఎఫ్ షెడ్యూలు ప్రతినెల జడ్పీ ఆఫీసుకు పంపేలా చూడాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 లు గురు ప్రసాద్, లింగా నాయక్, ఓబులపతి, భవానిశంకర్, నారపరెడ్డి, రామాంజ నేయులు, వాణి దేవి , సరిత రాణి , ధనలక్ష్మి, రమాదేవి, రామచంద్ర , తిప్పే స్వామి,కృష్ణా నాయక్ , బాబు ,శివ ప్రసాద్ ,సనోవర్ భాష,రామ గోవిందరెడ్డి, హరికృష్ణ, మనోహర్ పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయండి



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా పట్టు గూళ్ళ మార్కెట్ లో గూళ్ళు అమ్మిన రైతులకు, కనుగోలు చేసిన రిలార్లకు ప్రభుత్వం అందించే ఇన్సెంటివ్ గత నాలుగు సంవత్సరాల నుండి కోట్లలో బకాయి పడింది. ప్రభుత్వం విడుదల చేయడానికి 12 సార్లు పట్టు పరిశ్రమ కమిషనర్ ద్వారా సీఎం సలహాదారులు సజ్జల మరియు సిఎం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది.దింతో మళ్ళీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి విడుదల చేయించేందుకు మరో మారు హిందూపురం మార్కెట్ ఎదురుగా ఈనెల 17 నుండి రైతులు, రీలర్లు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. ఇందులో భాగంగానే రైతులు, రీలర్లు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పట్టు రైతు సంఘము నాయకులు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శాంతియుతంగా సమ్మె నిర్వహి స్తున్నట్లు అధికారులు సహకరించాలని వినతి పత్రం అందించారు. సమ్మె సమయంలో మార్కెట్లో గూళ్ళ అమ్మకాలు, కనుగోలు ఉండవ న్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు గమనించగలరని సూచించారు.